# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 03 సంచిక : 128 ఆదివారం 15-02-2026 పేజీలు : 4 వెల : 2/-



క్రైమ్ కౌంటర్ News ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


# తెలంగాణకు కేంద్రం శుభవార్త..



తెలంగాణకు కేంద్రం నుంచి శుభవార్త అందింది. అమృత్ 2.0 పథకం కింద రాష్ట్రానికి రూ.9,584 కోట్ల విలువైన 252 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటిల్లోలో దరాబాద్‌లో సీవేజ్ ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించారు. అలానే నిజాం నగల తరలింపుపై మాత్రం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్రం స్పష్టం చేసింది. ఈ నగలు ప్రస్తుతం ఆర్‌బీఐలో భద్రంగా ఉన్నాయని కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తెలిపారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రానికి రూ. 9,584 కోట్ల విలువైన ప్రాజెక్టులను ఆమోదించినట్లు వెల్లడించింది. లోక్‌సభలో తెలంగాణ ఎంపీలు అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ కేంద్ర మంత్రి ఈ ప్రకటన చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అమృత్ 2.0 పథకం కింద తెలంగాణలో 252 ప్రాజెక్టులకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆమోదం తెలిపిందని ఆ శాఖ సహాయ మంత్రి టోకన్ సాహు తెలిపారు. తెలంగాణ ఎంపీలు ఈటల రాజేందర్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నలకు తోఖాన్ సాహు బదులిస్తూ, తెలంగాణలో రూ. 9,584 కోట్ల విలువైన ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. కేంద్రం ఆమోదించిన ఈ ప్రాజెక్టుల్లో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడు సీవేజ్/సెప్టేజ్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. వీటికి గాను రూ. 3,949.10 కోట్లు కేటాయించగా, కేంద్రం తన వాటాగా రూ. 2,788.03 కోట్లు అందిస్తుంది. దీనితో పాటు నిజాం నగలను ప్రస్తుతం ఉన్న చోటు నుంచి హైదరాబాద్‌లోనే మరో ప్రాంతానికి మార్చే అంశంపై కేంద్రం మంత్రి కీలక ప్రకటన చేశారు. లోక్‌సభలో తెలంగాణ ఎంపీలు అడిగిన ప్రశ్నలకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి టోకన్ సాహు స్పందిస్తూ.. ఈ వివరాలు వెల్లడించారు. అమృత్ 2.0 పథకం కింద తెలంగాణలో మొత్తం 252 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి మొత్తం విలువ రూ. 9,584 కోట్లు. ఇందులో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి వచ్చే మూడు సీవేజ్/సెప్టేజ్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టుల విలువ రూ. 3,949.10 కోట్లు కాగా, ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ. 2,788.03 కోట్లు అని తెలిపారు. ఇక నిజాం కాలం నాటి 173 విలువైన నగలను హైదరాబాద్‌లోనే వేరే చోటుకు మార్చడంపై కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ స్పందిస్తూ స్పష్టత ఇచ్చారు. నిజాం నగల అంశంపై ఎంపీ ఎస్. నిరంజన్ రెడ్డి అడిగిన ప్రశ్నకు షెకావత్ సమాధానమిస్తూ, ఈ నగలను హైదరాబాద్‌లోనే వేరే చోటుకు మార్చడంపై ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. ఈ నగలను 1995 నుంచి ఆర్‌బీఐలో భద్రంగా ఉంచారు. వాటి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రజల ఆసక్తిని గమనించిన మంత్రిత్వ శాఖ వాటిని మార్చే ప్రయత్నం చేయలేదని అన్నారు. ప్రస్తుతం ఆర్‌బీఐతో ఉన్న ఒప్పందం ప్రకారం ఈ నగలు కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉన్నాయని, వాటిని వేరే చోటుకి మార్చడంపై ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని వివరించారు.

## శివరాత్రి ఉత్సవల్లో బాగంగా



- అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ మరియు ఉప్పలమ్మ పండుగ
- శివరాత్రి నగర్ లో అంబరాన్ని అంటిన సంబరాలు, అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య

క్రైమ్ కౌంటర్ న్యూస్ ఫిబ్రవరి 14 చిలుకూరు మండల ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్ కోల

ఈరోజు చిలుకూరు మండల కేంద్రం చిలుకూరు గ్రామపరిధిలోని శివరాత్రి నగర్ లో శివరాత్రి ఉస్తవల్లో బాగంగా గ్రామపరిధిలోని శివరాత్రి నగర్ లో శివరాత్రి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ మరియు ఉప్పలమ్మ పండుగ ను అంగరంగ వైభవం గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

**ఆనందాలకు హద్దు లేని హోలీ**

కార్యక్రమం ముగిశాక యువత,మరియు శివరాత్రి నగర ప్రజలు ఇలా కేరింతలతో హోలీ ఆడారు. కార్యక్రమం లో సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు,భక్తులు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## సౌత్ సెంట్రల్ రైల్వే గుడ్‌న్యూస్..



హోలీ పండగ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే ట్రైన్ ప్రయాణికులకు తీపి కబురు చెప్పింది. పలు స్పెషల్ ట్రైన్ల సేవలను పొడగిస్తూ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నుంచి ఈ స్పెషల్ ట్రైన్లు పరుగులు పెట్టనున్నాయి. హైదరాబాద్ నుంచి కొల్లాం, మదురై, కన్యా కుమారి ప్రాంతాలకు ఈ ట్రైన్లు అందుబాటులో ఉంటాయి. దేశంలో హోలీ పండగ కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు హోలీ పండకు సొంతూళ్లకు చేరుకుంటారు. ఈ నేపథ్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే గుడ్‌న్యూస్ చెప్పింది. హోలీ పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని నియంత్రించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పలు మార్గాల్లో నడుస్తున్న స్పెషల్ ట్రైన్ల సేవలను పొడిగిస్తున్నట్లు శుక్రవారం (ఫిబ్రవరి 13) వెల్లడించింది. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా కాచిగూడ- మధురై, కొల్లం- హైదరాబాద్, హైదరాబాద్- కన్యాకుమారి, మదురై- కాచిగూడ, హైదరాబాద్- కొల్లం, కన్యాకుమారి- హైదరాబాద్ మార్గాల్లో స్పెషల్ ట్రైన్ల నిర్ణీత కాలపరిమితిని పెంచారు.

2లో


## నామినేషన్ సమయంలోనే రూ.8 కోట్ల ఖర్చు..



నామినేషన్ సమయంలోనే రూ.8 కోట్లు ఖర్చు. అయినా ఓటరు దేవుళ్లు కనికరించలేదు. నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి శమంత ఓటమి పాలయ్యారు. 19వ డివిజన్ నుంచి పోటీ చేసిన ఆమె బీజేపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. కాగా, నామినేషన్ వేసేందుకు నో డ్యూ సర్టిఫికేట్ అవసరం ఉండటంతో పాత పన్ను బకాయిలు రూ.8 కోట్లు చెల్లించి ఆమె వార్తల్లో నిలిచారు. తెలంగాణ మున్సిపల్ ఫలితాలు వెల్లడైన సంగతి తెలిసిందే. అన్ని పార్టీలు ఆ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోగా.. అధికార కాంగ్రెస్ పార్టీ పూర్తి ఆధిపత్యాన్ని కనబరిచింది. కొందరు అభ్యర్థులు లక్షలు, కోట్లు ఖర్చు పెట్టినా.. విజయం సాధించలేకపోయారు. నామినేషన్ సమయంలోనే రూ.8 కోట్లు వెచ్చించిన నిజామాబాద్ కాంగ్రెస్ మేయర్ అభ్యర్థి కాటిపల్లి శమంతకు స్థానిక ఓటర్లు షాకిచ్చారు. 19వ డివిజన్ నుంచి బరిలోకి దిగిన ఆమె.. బీజేపీ అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. నామినేషన్ సమయంలో ఆమె మున్సిపాలిటీకి పన్ను బకాయి ఉండటంతో రూ.

2లో

## ఇండిపెండెంట్ అభ్యర్థి సంచలన డిమాండ్..



మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ప్రధాన పార్టీలకు స్వతంత్ర అభ్యర్థుల రూపంలో కొత్త తలనొప్పులు వచ్చి పడ్డాయి. ఆయా మున్సిపాలిటీల్లో తమ పార్టీ అభ్యర్థులు గెలిచినప్పటికీ.. విజయానికి కావాల్సిన సీట్లు రాకపోవడంతో.. ఇప్పుడు ఆ పార్టీలకు స్వతంత్రుల మద్దతు అవసరమైంది. ఈ నేపథ్యంలోనే ఇండిపెండెంట్లుగా పోటీ చేసి గెలిచిన వారికి బాగా డిమాండ్ పెరిగింది. దీంతో వాళ్లు.. తమకు ఏ పార్టీ అయితే ఛైర్మన్ పదవి ఇస్తుందో ఆ పార్టీకే మద్దతు తెలుపుతామని గొంతెమ్మ కోరికలు కోరుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని.. మున్సిపాలిటీలను సొంతం చేసుకుంది. అదే సమయంలో కార్పొరేషన్లలో కూడా అధిక వార్డులను హస్తం పార్టీ నేతలే గెలుచుకున్నారు. కానీ కొన్ని మున్సిపాలిటీలు మాత్రం హంగ్ వచ్చాయి. ఆ మున్సిపాలిటీల్లోని వార్డుల్లో ఓటర్లు అటు కాంగ్రెస్ పార్టీకి కాకుండా.. ఇటు బీఆర్ఎస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఇవ్వకపోవడంతో.. సందిగ్ధ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలోనే ఆ మున్సిపాలిటీల్లో గెలిచిన ఇండిపెండెంట్ అభ్యర్థుల మద్దతు ఇప్పుడు తప్పనిసరిగా మారింది. తమ మద్దతు అవసరం కావడంతో.. స్వతంత్ర అభ్యర్థులకు భారీగా డిమాండ్ నెలకొంది. మరోవైపు.. ఈ మున్సిపల్ ఎన్నికల్లో క్యాంపుల రాజకీయాలు ఇప్పటికే తారస్థాయికి చేరుకున్నాయి. ఇప్పటికే గెలిచిన వారు చేజారిపోకుండా ఉండేందుకు అన్ని పార్టీలు తమ అభ్యర్థులను క్యాంపులకు తరలించాయి. ఎవరికీ తెలియకుండా రహస్య ప్రాంతాలకు తీసుకెళ్లాయి. ఇక హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో మెజారిటీ మార్కును అందుకునేందుకు ఇతర పార్టీలు, మరీ ముఖ్యంగా స్వతంత్ర అభ్యర్థులకు గాలం వేస్తున్నాయి. తమ పార్టీకి మద్దతు తెలిపిన వారికి భారీగా ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. ఏది అడిగినా చేసే విధంగా వారిని బుజ్జగిస్తూ.. తమ వైపు లాక్కునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే.. ఇదే అదునుగా భావిస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థులు.. గొంతెమ్మ కోరికలకు తెరలేపుతున్నారు. తమకు మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

2లో

## మున్సిపల్ ఎన్నికల ఫలితాల జోష్..



తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఇచ్చిన జోష్‌లో.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గుడ్ న్యూస్ వినిపించేందుకు సిద్ధమైంది. రైతులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న యాసంగి సీజన్ రైతు భరోసా నిధులు విడుదలపై ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఫిబ్రవరి 17వ తేదీన రైతుల బ్యాంక్ ఖాతాలలో రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్లు సమాచారం. ఎన్నికలకు ముందే డబ్బులు జమ చేయాలని భావించినప్పటికీ కొన్ని కారణాలతో ఈ ప్రక్రియ జరగలేదు. ఎన్నికలు పూర్తైన నేపథ్యంలో ఫిబ్రవరి 17న విడుదల చేసేందుకు అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. తెలంగాణ ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఇచ్చిన జోష్‌లో ఉంది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల జోష్‌లో తెలంగాణ సర్కారు కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. త్వరలోనే రైతులకు శుభవార్త వినిపించనున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగా మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తైన వెంటనే రైతులకు.. రైతు భరోసా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. రైతు భరోసా పథకం కింద యాసంగి సీజన్‌కు సంబంధించి రైతులకు పెట్టుబడి సాయంగా.. వారి బ్యాంక్ ఖాతాలలో నిధులు జమ చేయనున్నారు.

2లో


## ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కీలక పరిణామం..



తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేసు కీలక మలుపు తీసుకుంది. ఈ కేసులో మాజీ మంత్రి కేటీఆర్, సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్‌తో పాటు పలువురు నిందితులుగా ఉన్నారు. అయితే, తాజాగా, ఐఏఎస్ అధికారిని ప్రాసిక్యూషన్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. దీంతో కేసు విచారణలో ఏసీబీ మరింత దూకుడుగా వ్యవహరించనుంది. ఐఏఎస్ అధికారులను విచారించాలంటే కేంద్ర సిబ్బంది వ్యవహారాల విభాగం నుంచి అనుమతి తప్పనిసరి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా-ఈ కార్ రేస్‌లో అవినీతి జరిగిందనే ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం విచారణకు ఆదేశించడంతో ఏసీబీ కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన సంగతి తెలిసిందే.. తాజాగా, ఈ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్ ప్రాసిక్యూషన్‌కు కేంద్రం నుంచి అధికారికంగా అనుమతి వచ్చింది. ఈ విషయంపై తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ సమాచారం ఇచ్చింది. ఫార్ములా-ఈ రేసింగ్ ఒప్పందాల్లో నిబంధనల ఉల్లంఘన జరిగిందనేది ప్రధాన ఆరోపణ. ఇదే కేసులో మాజీ మంత్రి కేటీఆర్ విచారణకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించిన విషయం

2లో

# ఇండిపెండెంట్ అభ్యర్థి సంచలన డిమాండ్..



మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ప్రధాన పార్టీలకు స్వతంత్ర అభ్యర్థుల రూపంలో కొత్త తలనొప్పులు వచ్చి పడ్డాయి. ఆయా మున్సిపాలిటీల్లో తమ పార్టీ అభ్యర్థులు గెలిచినప్పటికీ.. విజయానికి కావాల్సిన సీట్లు రాకపోవడంతో.. ఇప్పుడు ఆ పార్టీలకు స్వతంత్రుల మద్దతు అవసరమైంది. ఈ నేపథ్యంలోనే ఇండిపెండెంట్లుగా పోటీ చేసి గెలిచిన వారికి బాగా డిమాండ్ పెరిగింది. దీంతో వాళ్లు.. తమకు ఏ పార్టీ అయితే ఛైర్మన్ పదవి ఇస్తుందో ఆ పార్టీకే మద్దతు తెలుపుతామని గొంతెమ్మ కోరికలు కోరుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని.. మున్సిపాలిటీలను సొంతం చేసుకుంది. అదే సమయంలో కార్పొరేషన్లలో కూడా అధిక వార్డులను హస్తం పార్టీ నేతలే గెలుచుకున్నారు. కానీ కొన్ని మున్సిపాలిటీలు మాత్రం హంగ్ వచ్చాయి. ఆ మున్సిపాలిటీల్లోని వార్డుల్లో ఓటర్లు అటు కాంగ్రెస్ పార్టీకి కాకుండా.. ఇటు బీఆర్ఎస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఇవ్వకపోవడంతో.. సందిగ్ధ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలోనే ఆ మున్సిపాలిటీల్లో గెలిచిన ఇండిపెండెంట్ అభ్యర్థుల మద్దతు ఇప్పుడు తప్పనిసరిగా మారింది. తమ మద్దతు అవసరం కావడంతో.. స్వతంత్ర అభ్యర్థులకు భారీగా డిమాండ్ నెలకొంది. మరోవైపు.. ఈ మున్సిపల్ ఎన్నికల్లో క్యాంపుల రాజకీయాలు ఇప్పటికే తారస్థాయికి చేరుకున్నాయి. ఇప్పటికే గెలిచిన వారు చేజారిపోకుండా ఉండేందుకు అన్ని పార్టీలు తమ అభ్యర్థులను క్యాంపులకు తరలించాయి. ఎవరికీ తెలియకుండా రహస్య ప్రాంతాలకు తీసుకెళ్లాయి. ఇక హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో మెజారిటీ మార్కును అందుకునేందుకు ఇతర పార్టీలు, మరీ ముఖ్యంగా స్వతంత్ర అభ్యర్థులకు గాలం వేస్తున్నాయి. తమ పార్టీకి మద్దతు తెలిపిన వారికి భారీగా ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. ఏది అడిగినా చేసే విధంగా వారిని బుజ్జగిస్తూ.. తమ వైపు లాక్కునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే.. ఇదే అదునుగా భావిస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థులు.. గొంతెమ్మ కోరికలకు తెరలేపుతున్నారు. తమకు మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. తమ మద్దతు కావాలంటే.. తామే మున్సిపల్ ఛైర్మన్ కుర్చీలో కూర్చుంటామని తేల్చి చెబుతున్నారు. దీంతో ఆయా పార్టీలు తలలు పట్టుకుంటున్నాయి. ఇన్ని రోజులు తమ పార్టీ కోసం పనిచేసి.. తమ పార్టీ గుర్తు మీద ఎన్నికల్లో పోటీ చేసి కౌన్సిలర్లుగా గెలిచిన వారిని కాదని.. ఇప్పుడు మద్దతు తెలిపిన వ్యక్తికి మున్సిపల్ ఛైర్మన్ పదవిని ఎలా కట్టబెడతామని అయోమయంలో పడ్డాయి. అంతేకాకుండా ఒకవేళ వారికి మున్సిపల్ ఛైర్మన్ పదవిని అప్పగించినా.. ఆ తర్వాత తమ పార్టీ నుంచి జంప్ అయితే పరిస్థితి ఏంటి అనేది కూడా ఆలోచన చేస్తున్నాయి. అంతమందిని గెలిపించుకున్నా.. మెజార్టీ మార్కును అందుకోకపోవడంతో.. ఆయా మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పరిస్థితి చాలా దారుణంగా మారింది. దాదాపు ఇప్పటివరకు వెల్లడైన ఫలితాలను బట్టి చూస్తుంటే.. రాష్ట్రవ్యాప్తంగా 12 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. దీంతో ఆ మున్సిపాలిటీ పరిధిలో జోరుగా అభ్యర్థులను కొనుగోలు చేసే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో మొత్తం 11 మంది ఇండిపెండెంట్లు పోటీ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు ధీటుగా ప్రచారం చేసిన ఏడో వార్డు కౌన్సిలర్ గాదె వెంకటేష్.. తన సీటులో గెలుపొందారు. అలియాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులు ఉండగా.. అందులో కాంగ్రెస్ పార్టీ 8 వార్డులు.. బీఆర్ఎస్ 7 వార్డులు, బీజేపీ 3 వార్డులు.. ఒక వార్డులో బీఎస్పీ విజయం సాధించాయి. ఎవరికీ స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన గాదె వెంకటేష్ మద్దతు కీలకంగా మారింది. దీంతో ఆయనను ఒప్పించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రయత్నాలు చేయగా.. మున్సిపల్ ఛైర్మన్ పదవిని తనకు ఏ పార్టీ ఇస్తే వారికే తాను మద్దతు తెలుపుతానని గాదె వెంకటేష్ తేల్చి చెప్పడంతో పార్టీలకు పెద్ద షాక్ తగిలినట్లయింది. మరోవైపు.. జనగామ మున్సిపాలిటీలోనూ ఇదే రకమైన పరిస్థితి నెలకొంది. జనగామలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సమాన వార్డుల్లో విజయం సాధించగా.. 15వ వార్డులో గెలిచిన స్వతంత్ర అభ్యర్థి పాండు మద్దతు రెండు పార్టీలకు కీలకంగా మారింది. దీంతో అతడి మద్దతు పొందేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు.. పాండును తమ వాహనాల్లో ఎక్కించుకుని తీసుకెళ్లేందుకు ఘర్షణకు దిగడంతో అక్కడ ఉద్రిక్తత చెలరేగింది. అయితే తనకు మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇస్తానంటేనే ఏ పార్టీకైనా మద్దతు పలుకుతానని చెప్పడంతో వారు షాక్‌కు గురయ్యారు.

# నామినేషన్ సమయంలోనే రూ.8 కోట్ల ఖర్చు..



నామినేషన్ సమయంలోనే రూ.8 కోట్లు ఖర్చు. అయినా ఓటరు దేవుళ్లు కనికరించలేదు. నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి శమంత ఓటమి పాలయ్యారు. 19వ డివిజన్ నుంచి పోటీ చేసిన ఆమె బీజేపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. కాగా, నామినేషన్ వేసేందుకు నో డ్యూ సర్టిఫికెట్ అవసరం ఉండటంతో పాత పన్ను బకాయిలు రూ.8 కోట్లు చెల్లించి ఆమె వార్తల్లో నిలిచారు. తెలంగాణ మున్సిపల్ ఫలితాలు వెల్లడైన సంగతి తెలిసిందే. అన్ని పార్టీలు ఆ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోగా.. అధికార కాంగ్రెస్ పార్టీ పూర్తి ఆధిపత్యాన్ని కనబరిచింది. కొందరు అభ్యర్థులు లక్షలు, కోట్లు ఖర్చు పెట్టినా.. విజయం సాధించలేకపోయారు. నామినేషన్ సమయంలోనే రూ.8 కోట్లు వెచ్చించిన నిజామాబాద్ కాంగ్రెస్ మేయర్ అభ్యర్థి కాటిపల్లి శమంతకు స్థానిక ఓటర్లు షాకిచ్చారు. 19వ డివిజన్ నుంచి బరిలోకి దిగిన ఆమె.. బీజేపీ అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. నామినేషన్ సమయంలో ఆమె మున్సిపాలిటీకి పన్ను బకాయి ఉండటంతో రూ. 8 కోట్లు పన్ను చెల్లించి నో డ్యూ సర్టిఫికెట్ తెచ్చుకున్నారు. ఆ తర్వాత ముందుగానే మేయర్ అభ్యర్థిగా ప్రకటించటంతో గెలుపు కోసం ఏమాత్రం వెనకాడలేదని సమాచారం. డివిజన్‌లోనూ ఓటుకు డబ్బులిచ్చినా ఓటర్లు కనికరం చూపలేదు. మొత్తంగా ఆమె 20 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిసింది. కాగా, నిజామాబాద్ కార్పొరేషన్‌లో మొత్తం 60 డివిజన్లు ఉండగా.. బీజేపీ 28 స్థానాల్లో విజయం సాధించింది. అధికార కాంగ్రెస్ 17, ఎంఐఎం 14, బీఆర్ఎస్ ఒక్క చోట మాత్రమే విజయం సాధించాయి. ఏ పార్టీకి ఇక్కడ స్పష్టమైన ఆధిక్యత లభించలేదు. మేయర్ పీఠం దక్కాలంటే 31 స్థానాలు రావాలి. ఎంఐఎంతో కలిపి తమకు 31 స్థానాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తుంది. ఎక్స్ ఆఫీషియో సభ్యుల ఓట్లతో తామే ఇందూరు మేయర్ స్థానాన్ని దక్కించుకుంటామని బీజేపీ నేతలు అంటున్నారు. ఈ నెల 16న మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది. ఇక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుచుకుంది. మొత్తం 116 మున్సిపాలిటీల్లో 66 చోట్ల స్పష్టమైన ఆధిక్యాన్ని ఆ పార్టీ సాధించింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ 13 మున్సిపాలిటీలను కైవసం చేసుకుంది. బీజేపీ ఒక్క మున్సిపాలిటీలోనూ సగానికంటే ఎక్కువ వార్డులు గెలుచుకోలేకపోయింది. వార్డుల పరంగా చూస్తే మొత్తం 2,581 వార్డుల్లో కాంగ్రెస్ 1,347, బీఆర్ఎస్ 716, బీజేపీ 261, ఎంఐఎం, లెఫ్ట్ పార్టీలు, ఇతరులు కలిపి 257 చోట్ల విజయం సాధించారు. మొత్తం 7 మున్సిపల్ కార్పొరేషన్లలో 3 కాంగ్రెస్ దక్కించుకోగా.. ఒకటి బీజేపీ, మరో మూడు చోట్ల హంగ్ ఏర్పడింది. హంగ్ ఉన్న చోట్ల కూడా కాంగ్రెస్ పార్టీకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# సౌత్ సెంట్రల్ రైల్వే గుడ్‌న్యూస్..



హోలీ పండగ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే ట్రైన్ ప్రయాణికులకు తీపి కబురు చెప్పింది. పలు స్పెషల్ ట్రైన్ల సేవలను పొడగిస్తూ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నుంచి ఈ స్పెషల్ ట్రైన్లు పరుగులు పెట్టనున్నాయి. హైదరాబాద్ నుంచి కొల్లాం, మదురై, కన్యా కుమారి ప్రాంతాలకు ఈ ట్రైన్లు అందుబాటులో ఉంటాయి. దేశంలో హోలీ పండగ కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు హోలీ పండకు సొంతూళ్లకు చేరుకుంటారు. ఈ నేపథ్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే గుడ్‌న్యూస్ చెప్పింది. హోలీ పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీని నియంత్రించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పలు మార్గాల్లో నడుస్తున్న స్పెషల్ ట్రైన్ల సేవలను పొడిగిస్తున్నట్లు శుక్రవారం (ఫిబ్రవరి 13) వెల్లడించింది. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడమే లక్ష్యంగా సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా కాచిగూడ- మధురై, కొల్లం- హైదరాబాద్, హైదరాబాద్- కన్యాకుమారి, మదురై- కాచిగూడ, హైదరాబాద్- కొల్లం, కన్యాకుమారి- హైదరాబాద్ మార్గాల్లో స్పెషల్ ట్రైన్ల నిర్ణీత కాలపరిమితిని పెంచారు.

హోలీ పండుగ నేపథ్యంలో ట్రైన్ ప్రయాణికులు ముందుగానే టికెట్లు బుక్ చేసుకుని, ఇబ్బందుల్లేని ప్రయాణాన్ని సాఫీగా, ప్రణాళికబద్ధంగా చేపట్టాలని సౌత్ సెంట్రల్ రైల్వే సూచించింది.

పొడిగించిన ప్రత్యేక రైళ్ల వివరాలు..

కాచిగూడ - మదురై (ట్రైన్ నంబర్ 07191) : మార్చి 2 నుంచి మార్చి 23 వరకు ప్రతి సోమవారం ఈ ట్రైన్ నడుసుంది. మొత్తం 4 సర్వీసులు)

మదురై - కాచిగూడ (ట్రైన్ నంబర్ 07192 ) : మార్చి 4 నుంచి మార్చి 25 వరకు ప్రతి బుధవారం 4 సర్వీసులు నడుస్తుంది.

హైదరాబాద్- కొల్లం (ట్రైన్ నంబర్ 07193 ) :ఫిబ్రవరి 28 నుంచి మార్చి 28 వరకు ప్రతి శనివారం 5 సర్వీసులు అందుబాటులో ఉంటుంది.

కొల్లం - హైదరాబాద్ ( ట్రైన్ నంబర్ 07194 ) : మార్చి 2 నుంచి మార్చి 30 వరకు ప్రతి సోమవారం 5 సర్వీసులు అందుబాటులో ఉంటుంది.

హైదరాబాద్ - కన్యాకుమారి (ట్రైన్ నంబర్ 07230 ) : మార్చి 4 నుంచి మార్చి 25 వరకు ప్రతి బుధవారం 4 సర్వీసులు అందుబాటులో ఉంటుంది.


కన్యాకుమారి - హైదరాబాద్ (ట్రైన్ నంబర్ 07229 ) : మార్చి 6 నుంచి మార్చి 27 వరకు ప్రతి శుక్రవారం 4 సర్వీసులు అందుబాటులో ఉంటాయి.

# ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కీలక పరిణామం..



తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేసు కీలక మలుపు తీసుకుంది. ఈ కేసులో మాజీ మంత్రి కేటీఆర్, సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్‌తో పాటు పలువురు నిందితులుగా ఉన్నారు. అయితే, తాజాగా, ఐఏఎస్ అధికారిని ప్రాసిక్యూషన్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. దీంతో కేసు విచారణలో ఏసీబీ మరింత దూకుడుగా వ్యవహరించనుంది. ఐఏఎస్ అధికారులను విచారించాలంటే కేంద్ర సిబ్బంది వ్యవహారాల విభాగం నుంచి అనుమతి తప్పనిసరి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా-ఈ కార్ రేస్‌లో అవినీతి జరిగిందనే ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం విచారణకు ఆదేశించడంతో ఏసీబీ కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన సంగతి తెలిసిందే.. తాజాగా, ఈ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్ ప్రాసిక్యూషన్‌కు కేంద్రం నుంచి అధికారికంగా అనుమతి వచ్చింది. ఈ విషయంపై తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ సమాచారం ఇచ్చింది. ఫార్ములా-ఈ రేసింగ్ ఒప్పందాల్లో నిబంధనల ఉల్లంఘన జరిగిందనేది ప్రధాన ఆరోపణ. ఇదే కేసులో మాజీ మంత్రి కేటీఆర్ విచారణకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించిన విషయం తెలిసిందే. తాజాగా ఐఏఎస్ అరవింద్ కుమార్ విషయంలో కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆయనపై కోర్టులో ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు పూర్తి స్వేచ్ఛ లభించినట్టయ్యింది. కాగా, ఈ కేసులో ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ఏ2గా ఉన్నారు. పూర్తిగా ఎలక్ట్రిక్ కార్లతో నిర్వహించే మోటార్ స్పోర్ట్ ఈవెంట్‌ను కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ రేసు ద్వారా హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తుందని, పర్యాటంగా అభివృద్ధి చేందుతుందని అప్పటి ప్రభుత్వం ముమ్మరంగా ప్రచారం చేసింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత భాగ్యనగరంలో నిర్వహించిన అంతర్జాతీయ ఈవెంట్లలో ఇది ఒకటి. ఫిబ్రవరి 2023లో హుస్సేన్‌సాగర్ వద్ద లుంబిని పార్క్ చుట్టూ తాత్కాలిక ట్రాక్‌ను ఏర్పాటు చేసి అట్టహాసంగా ఈ రేసు నిర్వహించారు. అయితే, ముందు నుంచి ఈ రేసు నిర్వహణపై ఆర్థికపరమైన ఆరోపణలు వచ్చాయి. నిధులు దుర్వినియోగం, నిర్వహణకు సంబంధించిన టెండర్లలో అక్రమాలు జరిగినట్టు ప్రతిపక్షాలు, సామాజిక ఉద్యమ సంఘాలు విమర్శించాయి. ముఖ్యంగా ట్రాక్ నిర్మాణం, నిర్వహణ కోసం ప్రైవేటు సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాల్లో అవినీతి జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తాయి. రేసు వల్ల హుస్సేన్‌సాగర్ పర్యావరణం, దాని చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు కలిగిన అసౌకర్యంపై కూడా ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అలాగే, క్యాబినెట్ ఆమోదం లేకుండానే రూ.54 కోట్లు చెల్లించారనేది ప్రధాన ఆరోపణ. ఇప్పటికే ఈ కేసులో విజిలెన్స్ కమిషన్‌కు ఏసీబీ నివేదికను సమర్పించింది. అలాగే, ఈ వ్యవహారంపై ఈడీ కూడా కేసు నమోదు చేసింది.

# ఒక మనిషి నిజ స్వరూపం తెలియాలంటే...!



మనుషులు పైకి కనిపించేంత అమాయకులుగా లేదా మంచివారిగా ఉండకపోవచ్చు. ఒక వ్యక్తి అసలు రంగు బయటపడాలంటే వారి మాట తీరును, ప్రవర్తనను లోతుగా పరిశీలించాలి. కేవలం రూపం చూసి ఎవరినీ తప్పుగా అంచనా వేయకూడదు. ఎవరినైనా ఇట్టే కనిపెట్టేందుకు ప్రముఖ సైకాలజిస్ట్ విజయ పెద్దిన చెప్పిన ఆ చిట్కాలేంటో తెలుసుకుందాం. మనుషుల మనస్తత్వాలు అర్థం చేసుకోవడం అనేది ఒక పెద్ద కళ. బయటకు కనిపించే రూపం, మాట్లాడే తీరును బట్టి ఒక వ్యక్తి మంచివాడా కాదా అని నిర్ణయించడం చాలా కష్టం. చాలామంది ఎదుటివారిని ఆకట్టుకోవడానికి ముసుగులు ధరిస్తుంటారు. అయితే ఒక వ్యక్తి అసలు క్యారెక్టర్ ఎప్పుడూ వారి ప్రవర్తనలోనే దాగి ఉంటుంది. కేవలం మాటల మీద మాత్రమే కాకుండా, వారి ఆలోచనా ధోరణి మీద దృష్టి పెడితే ఎవరినైనా ఇట్టే కనిపెట్టవచ్చని ప్రముఖ సైకాలజిస్ట్ విజయ పెద్దిన చెప్పారు. ఎలా తెలుసుకోవాలో ఇప్పుడు చుద్దాం. ఒక వ్యక్తి దేని గురించి ఎక్కువగా గొప్పగా చెప్పుకుంటున్నారో గమనిస్తే వారి ప్రాధాన్యతలు ఏంటో తెలుస్తుంది. కొందరు తమ హోదా, డబ్బు లేదా తమకు ఉన్న పరిచయాల గురించి పదే పదే గొప్పలు చెబుతుంటారు. ఇలాంటి వారిలో ఆత్మవిశ్వాసం కంటే అభద్రతా భావం ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. తమను తాము గొప్పగా ప్రదర్శించుకోవాలనే తపన ఉన్నవారు ఇతరుల్ని తక్కువ చేసే స్వభావాన్ని కలిగి ఉండవచ్చు. వారు ఇచ్చే ప్రాధాన్యతల్ని బట్టి వారి నైతిక విలువలు ఎక్కడ ఉన్నాయో మనం అంచనా వేయవచ్చు.

# మున్సిపల్ ఎన్నికల ఫలితాల జోష్..



తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఇచ్చిన జోష్‌లో.. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గుడ్ న్యూస్ వినిపించేందుకు సిద్ధమైంది. రైతులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న యాసంగి సీజన్ రైతు భరోసా నిధులు విడుదలపై ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఫిబ్రవరి 17వ తేదీన రైతుల బ్యాంక్ ఖాతాలలో రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్లు సమాచారం. ఎన్నికలకు ముందే డబ్బులు జమ చేయాలని భావించినప్పటికీ కొన్ని కారణాలతో ఈ ప్రక్రియ జరగలేదు. ఎన్నికలు పూర్తైన నేపథ్యంలో ఫిబ్రవరి 17న విడుదల చేసేందుకు అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. తెలంగాణ ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఇచ్చిన జోష్‌లో ఉంది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల జోష్‌లో తెలంగాణ సర్కారు కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. త్వరలోనే రైతులకు శుభవార్త వినిపించనున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగా మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తైన వెంటనే రైతులకు.. రైతు భరోసా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. రైతు భరోసా పథకం కింద యాసంగి సీజన్‌కు సంబంధించి రైతులకు పెట్టుబడి సాయంగా.. వారి బ్యాంక్ ఖాతాలలో నిధులు జమ చేయనున్నారు. ఎకరాకు రూ.6,000 చొప్పున రైతు భరోసా డబ్బులను అర్హులైన రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఇందుకోసం ఫిబ్రవరి 17వ తేదీని ముహూర్తంగా నిర్ణయించినట్లు సమాచారం. మరోవైపు రైతు భరోసా నిధుల విడుదల కోసం తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే నిధులను సమీకరించుకుంది. వాస్తవానికి మున్సిపల్ ఎన్నికలకు ముందే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని భావించారు. అయితే అనుకోని కారణాలతో నిధుల విడుదల ఆలస్యమైంది. మరోవైపు మిర్యాలగూడ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రైతు భరోసా నిధులపై క్లారిటీ ఇచ్చారు. ఎన్నికలు పూర్తైన వెంటనే రైతుల బ్యాంక్ ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తామని ప్రకటించారు. అందులో భాగంగానే రూ.9 వేల కోట్లు నిధులు కూడా సమీకరించుకున్నట్లు తెలిసింది. తాజాగా తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ కూడా పూర్తైంది. ఎన్నికల ఫలితాలు ఇచ్చిన జోష్‌లో ఫిబ్రవరి 17వ తేదీన రైతుభరోసా నిధులు విడుదల చేయాలని తెలంగాణ సర్కారు భావిస్తున్నట్లు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఈ విషయం మీద మంత్రులతో సమాలోచనలు జరుపుతున్నట్లు సమాచారం. శనివారం సాయంత్రం రేవంత్ రెడ్డి తన నివాసంలో మంత్రులతో చర్చించనున్నట్లు తెలిసింది. రైతులకు యాసంగి సీజన్ రైతు భరోసా నిధుల విడుదలతో పాటుగా హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీలలో ఎలాంటి వ్యూహాలు అనుసరించాలనే దానిపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించనున్నట్లు సమాచారం.



# ఓటమి ముందే ఒప్పుకొన్న పాకిస్తాన్ కేప్టెన



ఇంకొక్క రోజే మిగిలివుంది. టీ20 వరల్డ్ కప్ లో భాగంగా ఆర్క్ రైవల్స్ భారత్- పాకిస్తాన్ తలపడనున్నాయి. శ్రీలంక దీనికి ఆతిథ్యాన్ని ఇస్తోంది. కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది. దీనికోసం రెండు జట్లూ ముమ్మరంగా నెట్ ప్రాక్టీస్ సాగిస్తోన్నాయి. ఇప్పటికే రెండు జట్లూ కొలంబోకు చేరుకున్నాయి కూడా. పాకిస్తాన్ జట్టు పరిస్థితెలా ఉన్నప్పటికీ.. టీమిండియా మాత్రం ఫిట్ నెస్ సమస్యలతో ఇబ్బంది పడుతోంది. తాజాగా కొలంబో ప్రేమదాస స్టేడియంలో ప్రీ మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్ లో మాట్లాడాడు పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా. భారత్ తో పోరు ఎప్పటికీ ప్రతిష్ఠాత్మకమైనదేనని అన్నారు. రెండు దేశాల్లో మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఈ మ్యాచ్ ను ఎంతో ఆసక్తిగా, అంతకుమించిన ఉత్కంఠతగా చూస్తారని పేర్కొన్నాడు. ఈ హైవోల్టేజ్ పోరు.. అనవసర ఉద్రిక్తతలు లేకుండా, సద్భావనతో, క్రీడా స్ఫూర్తితో సాగాలని సల్మాన్ ఆఘా ఆకాంక్షించారు. దాయాదుల మధ్య తీవ్రమైన పోటీ ఉన్నప్పటికీ కూడా ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య పరస్పరం హ్యాండ్‌షేక్, గౌరవ భావం ఉండాలని అన్నాడు. భారత జట్టుతో కరచాలనానికి తమ జట్టు సిద్ధంగా ఉందని ప్రకటించాడు. టాస్ వేసినప్పుడు, మ్యాచ్ ముగినప్పుడు టీమిండియా ప్లేయర్లకు షేక్ హ్యాండ్ ఇవ్వడానికి తాము సిద్ధమని, తుది నిర్ణయం భారత్ పైనే ఆధారపడి ఉంటుందని చెప్పాడు. భారత్ తో మ్యాచ్ ను టాస్ ప్రభావితం చేస్తుందా? అని అడిగిన ప్రశ్నకు ఆఘా బదులిచ్చాడు. టాస్ కాకుండా ఎలా ఆడతామనేదే ఫలితాన్ని నిర్ణయిస్తుందని స్పష్టం చేశాడు. ఈ మ్యాచ్ మొత్తం కూడా క్రీడాస్ఫూర్తితో ఆడాలని తమ జట్టులోని ప్రతి ఒక్కరూ కోరుకుంటోన్నారని వ్యాఖ్యానించాడు. ప్రారంభం నుండి ఎలా ఆడామో అలాగే ఆడాలని, నాణ్యమైన క్రికెట్ ఆడితే గెలుస్తారని పేర్కొన్నాడు. మిస్టరీ స్పిన్నర్ ఉస్మాన్ తారిఖ్ బౌలింగ్ యాక్షన్‌పై వస్తున్న విమర్శలను సల్మాన్ కొట్టిపారేశాడు. ఐసీసీ అతనికి క్లియరెన్స్ ఇచ్చిందని గుర్తు చేశాడు. భారత్ వైపు నుంచే అతనిపై అనవసర ప్రచారం జరుగుతోందని వ్యాఖ్యానించాడు. ఉస్మాన్ తారిఖ్ గురించి ఇంత చర్చ ఎందుకు జరుగుతుందో తనకు తెలియదని, అతనికి ఐసీసీ క్లియరెన్స్ ఇచ్చిన తర్వాత కూడా భారత్ అతన్ని హైప్ చేసిందని అన్నాడు. ఉస్మాన్ తారిఖ్ మాత్రం ఇదంతా పట్టించుకోవట్లేదని, ఈ వివాదాలు అతని ప్రదర్శనను ప్రభావితం చేయబోవని ధీమా వ్యక్తం చేశారు. టీమిండియాపై తమకు మంచి ట్రాక్ రికార్డు లేదని ఆఘా అంగీకరించాడు. చరిత్రను మార్చలేమని వ్యాఖ్యానించాడు. ప్రతీ రోజూ కొత్తదేనని, గెలవడానికే ఎవ్వరైనా మ్యాచ్ ఆడతాడని పేర్కొన్నాడు. ఓపెనర్ అభిషేక్ శర్మపై ప్రశంసల వర్షాన్ని కురిపించాడు. ఓ అద్భుతమైన ఆటగాడిగా అభివర్ణించాడు. ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టుతో తాము బాగా ఆడాలని కోరుకుంటున్నామని, త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నామని సల్మాన్ అలీ చెప్పాడు.

# డబుల్ సూపర్ ఓవర్‌లో సౌతాఫ్రికా విజయం!



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో సౌతాఫ్రికా సంచలన విజయాన్ని అందుకుంది. ఉత్కంఠకే ఊపిరి అందని మ్యాచ్‌లో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. గ్రూప్-డీలో భాగంగా అహ్మదాబాద్ వేదికగా అఫ్గానిస్థాన్‌తో జరిగిన తమ రెండో లీగ్ మ్యాచ్‌లో సౌతాఫ్రికా డబుల్ సూపర్ ఓవర్‌లో గెలుపొందింది. పొట్టి ప్రపంచకప్ చరిత్రలోనే ఈ ఫీట్ సాధించిన తొలి జట్టుగా సఫారీ టీమ్ చరిత్రకెక్కింది. ఆసాంతం ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల స్కోర్లు టై కాగా.. సూపర్ ఓవర్ ద్వారా ఫలితాన్ని తేల్చాల్సి వచ్చింది. సూపర్ ఓవర్‌లో కూడా స్కోర్లు టై కావడంతో డబుల్ సూపర్ ఓవర్ ఆడించాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 187 పరుగులు చేసింది. క్వింటన్ డికాక్(41 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 59), ర్యాన్ రికెల్టన్(28 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించారు. అఫ్గాన్ బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్జాయ్(3/41) మూడు వికెట్లు తీయగా.. రషీద్ ఖాన్(2/28) రెండు వికెట్లు పడగొట్టాడు. ఫజలక్ ఫరూఖీ ఒక వికెట్ తీసాడు. అనంతరం అఫ్గానిస్థాన్ 19.4 ఓవర్లలో సరిగ్గా 187 పరుగులకే ఆలౌటైంది. రెహ్మానుల్లా గుర్బాజ్(42 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్స్‌లతో 84) తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. ఆఖరి ఓవర్‌లో అఫ్గానిస్థాన్ విజయానికి 13 పరుగులు అవసరం కాగా.. రబడా వరుసగా నోబాల్, వైడ్ వేసాడు. రెండో బంతిని నూర్ అహ్మద్ సిక్సర్ తరలించగా.. నాలుగో బంతిని మరో నోబాల్ వేసాడు. ఈ బంతికి మూడు పరుగులు వచ్చాయి. దాంతో చివరి రెండు బంతుల్లో 2 పరుగులు అవసరం కాగా.. నాలుగో బంతికి సింగిల్ తీసిన అనంతరం డబుల్ తీసే ప్రయత్నంలో ఫజలక్ ఫరూఖి రనౌటయ్యాడు. దాంతో స్కోర్లు సమమయ్యాయి. లుంగి ఎంగిడి వేసిన తొలి సూపర్ ఓవర్‌లో అఫ్గాన్ 17 పరుగులు చేయగా.. సౌతాఫ్రికా కూడా సరిగ్గా 17 పరుగులే చేసింది. ఫజలక్ ఫరూఖి వేసిన ఈ ఓవర్‌లో బ్రేవిస్ సిక్స్ బాది ఔటవ్వగా.. స్టబ్స్ ఫోర్‌తో పాటు ఆఖరి బంతికి సిక్స్ బాది స్కోర్లు సమం చేశాడు. రెండో సూపర్ ఓవర్‌లో అజ్మతుల్లా బౌలింగ్‌లో స్టబ్స్ ఒక సిక్స్, మిల్లర్ రెండు సిక్స్‌లతో సౌతాఫ్రికా 23 పరుగులు చేసింది. అఫ్గానిస్తాన్ మాత్రం 19 పరుగులే చేసి ఓటమిపాలైంది. కేశవ్ మహరాజ్ వేసిన ఈ ఓవర్‌లో గుర్బాజ్ వరుసగా మూడు సిక్స్‌లు బాదినా ఫలితం లేకపోయింది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే డబుల్ సూపర్ ఓవర్ ద్వారా విజయం సాధించిన తొలి జట్టుగా సౌతాఫ్రికా చరిత్రకెక్కింది.

# అభిషేక్ శర్మను అవమానించిన పాక్ మాజీ పేసర్..

ఐసీసీ టీ -20 వరల్డ్‌కప్‌లో భారత్ - పాకిస్తాన్ మ్యాచ్‌కు ముందు మాజీ పాక్ బౌలర్ మొహమ్మద్ అమీర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. భారత ఓపెనర్ అభిషేక్ శర్మను స్లాగర్ మాత్రమే అంటూ విమర్శించిన అమీర్, అతని టెక్నిక్‌పై సందేహాలు వ్యక్తం చేశాడు. ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్న అభిషేక్‌పై ఈ వ్యాఖ్యలు అభిమానులను ఆగ్రహానికి గురిచేశాయి. ఈ వివాదం మ్యాచ్‌కు ముందు వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. ఫిబ్రవరి 15న భారత్ - పాక్ మ్యాచ్ జరగనుంది. ఐసీసీ టీ 20 వరల్డ్‌కప్ 2026లో భారత్‌ఉపాకిస్తాన్ కీలక మ్యాచ్‌కు ముందు వివాదం చెలరేగింది. పాకిస్తాన్ మాజీ పేసర్ మొహమ్మద్ అమీర్ భారత ఓపెనర్ అభిషేక్ శర్మపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. పాకిస్తాన్‌లో ప్రసారమయ్యే ఓ కార్యక్రమంలో మాట్లాడిన అమీర్, అభిషేక్‌ను స్లాగర్ మాత్రమే అంటూ విమర్శించాడు. అతను ప్రతి బంతిని బలంగా కొట్టేందుకు ప్రయత్నిస్తాడని, అందుకే ఎక్కువసార్లు విఫలమయ్యే అవకాశాలు ఉంటాయని వ్యాఖ్యానించాడు. అంతేకాదు, అభిషేక్ టెక్నిక్ అంత బలంగా లేదని కూడా అమీర్ అన్నాడు. "ఒకటి రెండు ఇన్నింగ్స్‌లో పెద్ద స్కోరు చేస్తాడు. కానీ మిగతా మ్యాచ్‌ల్లో 10, 15, 0 లాంటి స్కోర్లు వస్తాయి. టెక్నికల్‌గా ఇంకా మెరుగుపడాలి" అంటూ అమీర్ అభిప్రాయపడ్డాడు. అభిషేక్‌ను ఎలా ఎదుర్కోవాలన్న విషయంపైనా అమీర్ సలహా ఇచ్చాడు. శరీరానికి దగ్గరగా బంతులు వేస్తే అతడిని ఇబ్బంది పెట్టవచ్చని, స్వింగ్ అయ్యే బంతులను ఎదుర్కొన్నప్పుడే అతను పూర్తిస్థాయి బ్యాటర్‌గా గుర్తింపు పొందుతాడని అన్నాడు. ప్రస్తుతం అభిషేక్ కడుపు సంబంధిత ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ కోలుకునే ప్రయత్నంలో ఉన్నాడు. నమీబియా మ్యాచ్‌కు దూరమైన అతను, పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడా లేదా అన్నది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. యూఎస్ఏతో జరిగిన తొలి మ్యాచ్‌లో అభిషేక్ శర్మ గోల్డెన్ డకౌట్ అయ్యి నిరాశ పరిచాడు. అయితే, అమీర్ వ్యాఖ్యలపై భారత అభిమానులు తీవ్రంగా స్పందిస్తున్నారు. సోషల్ మీడియాలో అతడిపై విమర్శల వర్షం కురుస్తోంది. ప్రపంచ నెంబర్‌వన్ టీ20 బ్యాటర్‌పై ఇలా మాట్లాడడం సరైంది కాదు అంటూ పలువురు ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు. మరోవైపు, టీమ్ మేనేజ్‌మెంట్ మాత్రం అభిషేక్ ఫిట్‌నెస్‌పైనే ప్రధానంగా దృష్టి పెట్టింది. పూర్తిగా కోలుకున్న తర్వాతే అతడిని ఆడించాలన్న ఆలోచనలో ఉంది. కొలంబోలోని ఆర్ ప్రేమదాస క్రికెట్ స్టేడియం వేదికగా ఫిబ్రవరి 15న భారత్ - పాకిస్తాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఇరు దేశాల మధ్య వివాదాల నేపథ్యం, టీ20 వరల్డ్ కప్‌లో బంగ్లాదేశ్ ఇష్యూ తర్వాత ఈ మ్యాచ్‌కి మరింత హైప్ దక్కింది. ఆసియా కప్ తర్వాత జరగనున్న ఈ మ్యాచ్ టీ 20 వరల్డ్‌కప్‌లోనే బెస్ట్‌గా నిలిచే అవకాశం ఉంది.



# పాకిస్థాన్ తొండాట..



పాకిస్థాన్ స్పిన్నర్ ఉస్మాన్ తారిక్ బౌలింగ్ శైలిపై క్రికెట్ అభిమానులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. అతని శైలి త్రో బౌలింగ్‌లా ఉందని ఆరోపిస్తున్నారు. బౌలింగ్ చేసే సమయంలో అతను చేతిని ఆపి మరి బౌలింగ్ చేస్తున్నాడని, ఈ బౌలింగ్‌ను ఎలా అనుమతించారని ఐసీసీని నిలదీస్తున్నారు. అతని బౌలింగ్ గల్లీ క్రికెటర్ బౌలర్‌ను తలపిస్తుందని కామెంట్ చేస్తున్నారు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా అమెరికాతో కొలంబో వేదికగా జరిగన మ్యాచ్‌లో బరిలోకి దిగిన ఉస్మాన్ తారిక్(3/27) మూడు వికెట్లతో సత్తా చాటాడు. తన వినూత్నమైన బౌలింగ్‌తో అమెరికా పతనాన్ని శాసించాడు. అతని ప్రదర్శన కంటే బౌలింగ్ శైలి ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఇది తొండాట అని, అతని బౌలింగ్‌ను పరీక్షించాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు.

### అనుమానస్పద శైలి..

టీ20 ప్రపంచకప్ ముందు ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లోనూ అతని బౌలింగ్‌కు కామెరూన్ గ్రీన్ కూడా షాకయ్యాడు. అతని బౌలింగ్‌పై సందేహం వ్యక్తం చేశాడు. అయితే అతని బౌలింగ్‌పై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. మిస్టరీ స్పిన్నర్ అయిన ఉస్మాన్ తారిక్.. బంతిని విసిరే ముందు తన చేతులను విభిన్న కోణాల్లో తిప్పుతూ.. బ్యాటర్ దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తాడు. అతని యాక్షన్‌లో ఒక రకమైన 'హెజిటేషన్'ఉంటుంది. ఆగి ఆగి వేయడం వల్ల బ్యాటర్ టైమింగ్‌ను దెబ్బతింటుంది. ఐసీసీ నిబంధనల ప్రకారం, బంతిని విడుదల చేసే సమయంలో బౌలర్ చేయి 15 డిగ్రీల కంటే ఎక్కువ వంగకూడదు. ఉస్మాన్ తారిక్ యాక్షన్‌లో చేయి వంగడం లేదని ప్రాథమికంగా తేలడంతో అతనికి అనుమతి లభించింది. పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) సమయంలో అతని బౌలింగ్ యాక్షన్ గురించి కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారు. అతను బంతిని విసురుతున్నాడని ఆరోపించారు. గతంలో ఒకసారి అతని యాక్షన్‌పై అనుమానాలు రావడంతో 'సస్పీషియస్ బౌలింగ్ యాక్షన్'కింద రిపోర్ట్ అయ్యింది. కానీ, అతను తన యాక్షన్‌ను సరిదిద్దుకుని మళ్ళీ మైదానంలోకి వచ్చాడు.

### బ్యాటర్లకు కష్టం..

ఉస్మాన్ తారిఖ్ చాలా వేగంగా ఫ్లిప్పర్లు, క్యారమ్ బాల్స్ వేయగలడు. బంతిని విడుదల చేసేటప్పుడు అతని చేయి చాలా కిందకు ఉంటుంది, దీనివల్ల బంతి తక్కువ ఎత్తులో వచ్చి బ్యాటర్‌ను ఇబ్బంది పెడుతుంది. బ్యాటర్లు అతని వేళ్లను చూసి బంతి ఏ దిశలో వస్తుందో కనిపెట్టడం చాలా కష్టం. ఈ కారణాలతోనే ఉస్మాన్ తారిఖ్‌ను పాకిస్థాన్ తమ జట్టులోకి తీసుకుంది. అతని బౌలింగ్ యాక్షన్‌పై మ్యాచ్ రిఫరీ అభ్యంతరం చెప్పేంత వరకు బౌలింగ్ చేస్తూనే ఉంటాడు.

# హోటల్లో లవర్‌తో దొరికిపోయిన పాండ్యా!



టీమ్ ఇండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా అంటేనే స్టైల్, యాటిట్యూడ్.. ఇప్పుడు దానికి 'కాంట్రవర్సీ' కూడా తోడైంది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో హై-వోల్టేజ్ మ్యాచ్‌కు రంగం సిద్ధమవుతుంటే, అందరూ ప్రాక్టీస్ సెషన్లలో బిజీగా ఉంటే.. మనోడు మాత్రం వాలెంటైన్స్ డే మూడ్‌లో మునిగిపోయాడు. కొలంబోలోని ఒక లగ్జరీ హోటల్ లాబీలో తన గర్ల్‌ఫ్రెండ్ మహిక శర్మతో కలిసి హార్దిక్ చెట్టాపట్టాల్ వేసుకుని తిరుగుతున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. నిజానికి బీసీసీఐ నిబంధనల ప్రకారం.. విదేశీ పర్యటనల్లో ఉన్నప్పుడు ప్లేయర్స్ తమ ఫ్యామిలీ మెంబర్స్‌ని లేదా పార్ట్‌నర్స్‌ని వెంట ఉంచుకోవడానికి కొన్ని పరిమితులు ఉన్నాయి. ముఖ్యంగా వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నీల సమయంలో 'నో ఫ్యామిలీ' పాలసీని బోర్డు స్ట్రిక్ట్‌గా అమలు చేస్తోంది. కానీ, హార్దిక్ మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా వాలెంటైన్స్ డే సెలబ్రేషన్స్ కోసం గర్ల్‌ఫ్రెండ్‌ను ఏకంగా కొలంబోకే రప్పించేశాడు. ఇది చూసిన నెటిజన్లు "మ్యాచ్ ముఖ్యం భయ్యా.. ముచ్చట్లు కాదు" అంటూ ట్రోల్ చేస్తున్నారు. ఇక ఈ కాంట్రవర్సీకి ఆజ్యం పోస్తూ హార్దిక్ మెడపై ఒక కొత్త టాటూ దర్శనమిచ్చింది. ఇంగ్లీష్ అక్షరం ((('వీ'))) ని తన మెడ వెనుక భాగంలో పర్మనెంట్‌గా వేయించుకున్నాడు. ఇది తన లేడీ లవ్ 'మహిక' పేరులోని మొదటి అక్షరమేనని క్లారిటీ వచ్చేసింది. గతంలో తన మాజీ భార్య నటాషా కోసం కూడా ఇలాగే టాటూలు వేయించుకున్న హార్దిక్, ఇప్పుడు అంతకంటే స్పీడ్‌గా కొత్త రిలేషన్‌లో దూసుకుపోతుండటం హాట్ టాపిక్‌గా మారింది.

### ఆట కంటే ప్రేమే ప్రాధాన్యమా?

ఇటీవల ఒక ఇంటర్వ్యూలో హార్దిక్ మాట్లాడుతూ.. "ఆమె నా జీవితంలోకి వచ్చాక అన్నీ శుభాలే జరుగుతున్నాయి.. నా సక్సెస్ క్రెడిట్ ఆమెదే" అంటూ ఓపెన్‌గా చెప్పేశాడు. అయితే, పాకిస్థాన్‌తో కీలక మ్యాచ్ ముందు ఇలా లవర్‌తో టైమ్ పాస్ చేయడంపై ఫ్యాన్స్ సీరియస్ అవుతున్నారు. "గ్రౌండ్‌లో పెర్ఫార్మెన్స్ ఇస్తావా? లేక హోటల్ లాబీలో విన్యాసాలు చేస్తావా?" అంటూ సోషల్ మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి. ఈ వ్యవహారంపై బీసీసీఐ క్రమశిక్షణా చర్యలు తీసుకుంటుందా? లేక హార్దిక్ తన ఆటతో అందరి నోళ్లు మూయిస్తాడా? అనేది చూడాలి!




# సెంటిమెంట్ ఫాలో అవుతోన్న రజినీకాంత్...



సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న 'జైలర్ 2' విడుదలపై ఆసక్తికర టాక్ వినిపిస్తోంది. దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను 2026 ఆగస్టులో విడుదల చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. మొదటి భాగం ఆగస్టు 10న విడుదలై ఘన విజయం సాధించడంతో అదే సెంటిమెంట్‌ను ఫాలో కావాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారట. స్వాతంత్ర్య దినోత్సవాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఆగస్టు 12 లేదా 14 తేదీలను పరిశీలిస్తున్నట్లు వినికిడి. తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వయసు పెరిగినా ఆయన స్వాగ్ ఏమాత్రం తగ్గలేదు. గతేడాది విడుదలైన 'కూలీ' చిత్రం ద్వారా మరోసారి రూ.500 కోట్ల క్లబ్‌లో చేరిన రజినీ తన స్టార్‌డమ్ ఏమిటో మళ్లీ నిరూపించారు. ఈ జోష్ మధ్య ఇప్పుడు అభిమానుల దృష్టి అంతా ' జైలర్ 2 'పై నిలిచింది. నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కిస్తున్న 'జైలర్ 2' షూటింగ్ చివరి దశకి చేరుకుంది. మొదటి భాగం ఘన విజయం సాధించడంతో సీక్వెల్‌ను మరింత భారీ స్థాయిలో రూపొందిస్తున్నారు. ఇందులో రజినీకాంత్ ముత్తువేల్ పాండియన్ పాత్రలో కనిపించనుండగా యాక్షన్ డోస్ పెంచి కథను కొత్త మలుపులతో తీసుకెళ్లనున్నట్లు సమాచారం. ఫస్ట్ పార్ట్‌లో నటించిన శివరాజ్ కుమార్, మోహన్ లాల్ వంటి ప్రముఖులు మరోసారి కీలక పాత్రల్లో కనిపించనున్నారు. బాలీవుడ్ స్టార్ షారుఖ్ ఖాన్ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారన్న వార్త సినిమాపై హైప్‌ను మరింత పెంచింది. సంగీతాన్ని అనిరుధ్ రవిచందర్ అందిస్తున్నారు. మొదటి భాగంలాగే ఈసారి కూడా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రధాన బలం అవుతుందని మేకర్స్ విశ్వసిస్తున్నారు. భారీ తారాగణం, పాన్ ఇండియా రిలీజ్, భారీ బడ్జెట్ ఇలా అన్నీ కలిసి ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. స్టార్ క్యాస్టింగ్‌కి సంబంధించి ఇంకా కొన్ని సన్నివేశాలు షూట్ చేయాల్సి రావడం, ఆపై పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఉండటంతో రిలీజ్ డేట్ విషయంలో మేకర్స్ ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో విడుదలపై ప్రస్తుతం ఆసక్తికరమైన టాక్ వినిపిస్తోంది. 'జైలర్' మూవీ 2023 ఆగస్టు 10న విడుదలై ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. అదే సెంటిమెంట్‌ను కొనసాగిస్తూ 'జైలర్ 2'ను కూడా ఆగస్టు నెలలో విడుదల చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారట. ముఖ్యంగా 2026 ఆగస్టు 12 లేదా 14 తేదీలను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా టార్గెట్ పెట్టుకున్నట్లు కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. జూన్ లేదా జూలైలో కాపీ రెడీ అయ్యే అవకాశాలున్నా ఆగస్టు సెంటిమెంట్ వర్కౌట్ అవుతుందని టీమ్ నమ్మకంగా ఉందని సమాచారం. మొత్తానికి 'జైలర్' విజయంతో ఏర్పడిన అంచనాలను మించి సీక్వెల్ ఉండేలా చిత్ర బృందం కృషి చేస్తోంది. మరి దీనిపై మేకర్స్ అధికారిక ప్రకటన ఎప్పుడు చేస్తారో చూడాలి.

# మా ఏడుపుల మీద డబ్బులు సంపాదించుకుంటున్నారు..




నటి సుప్రీత ట్రోలర్స్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతికి ఆహ్వానం ప్రమోషన్లలో భాగంగా మాట్లాడిన ఆమె మా బాధలపై కొందరు డబ్బు సంపాదిస్తున్నారు అంటూ ఘాటుగా స్పందించారు. సోషల్ మీడియాలో తనపై, తన తల్లి సురేఖవాణిపై వచ్చే నెగెటివ్ కామెంట్లను పట్టించుకోమని చెప్పారు. రియాక్ట్ అయితే వారికి మరింత ప్రాధాన్యం ఇచ్చినట్టేనని, అందుకే సైలెంట్‌గా ఉంటున్నామని తెలిపారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ విషయంలో తాను చేసింది తప్పేనని సుప్రీత అంగీకరించారు. టాలీవుడ్ నటి సురేఖవాణి కుమార్తె సుప్రీత కు సోషల్ మీడియాలో ప్రత్యేక ఇమేజ్ ఉంది. హీరోయిన్‌గా ఒక్క సినిమా కూడా చేయకముందే ఆమెకు భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఫోటోలు, రీల్స్, వ్యక్తిగత అప్‌డేట్స్‌తో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే సుప్రీత సోషల్ మీడియా ద్వారానే సెలబ్రిటీ హోదా అందుకుంది. తాజాగా ఆమె హీరోయిన్‌గా నటించిన ' అమరావతికి ఆహ్వానం ' ప్రేక్షకుల ముందుకొచ్చింది. విభిన్న కథాంశంతో వచ్చిన ఈ చిత్రానికి మిక్స్‌డ్ టాక్ వినిపిస్తున్నప్పటికీ, సుప్రీత స్క్రీన్ ప్రెజెన్స్‌పై పాజిటివ్ కామెంట్స్ వస్తున్నాయి. సినిమా ప్రమోషన్లలో భాగంగా వరుస ఇంటర్వ్యూలకు హాజరవుతున్న సుప్రీత పలు వివాదాస్పద అంశాలపై స్పందించారు. ముఖ్యంగా బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ నేపథ్యంలో ఆమెపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ విషయంపై స్పందిస్తూ...'అది తప్పు అని ఇప్పుడు అర్థమైంది. పూర్తి సమాచారం లేకుండా అంగీకరించడం పొరపాటు. ఇకపై ఏ ప్రమోషన్ అయినా పూర్తిగా తెలుసుకున్న తర్వాతే చేస్తాను' అని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఒక లాయర్ సలహాతోనే తాను నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే తల్లి సురేఖ వాణి వ్యక్తిగత జీవితంపై వస్తున్న ప్రచారాల గురించీ ఆమె స్పందించారు. ముఖ్యంగా రెండో పెళ్లి గురించి సోషల్ మీడియాలో తరచూ వస్తున్న రూమర్లపై సుప్రీత అసహనం వ్యక్తం చేశారు. 'మా వ్యక్తిగత విషయాలను కథలుగా మార్చి ప్రచారం చేయడం సరైంది కాదు. మా కుటుంబ నిర్ణయాలు మావి. బయట వాళ్లకు ఊహాగానాలకంటే బాధ్యత ఎక్కువగా ఉండాలి' అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ట్రోలర్స్‌కి గట్టిగా ఇచ్చిపడేసింది సుప్రీత. 'మన గురించి నెగెటివ్‌గా రాసినప్పుడు వెంటనే రియాక్ట్ అయితే వాళ్లకు మరింత అటెన్షన్ ఇచ్చినట్టే. అందుకే మేము సైలెంట్‌గా ఉంటాం. అదే మా మెడిసిన్. కొన్ని సంఘటనలు మమ్మల్ని తీవ్రంగా బాధించాయి. ఆ బాధనే కొందరు కంటెంట్‌గా మార్చుకుని డబ్బు సంపాదిస్తున్నారు. మా ఏడుపులపై పడి సంపాదించడం బాధాకరం. వాళ్లకి కొంచెమైనా మనసాక్షి ఉందా?' అంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు. సోషల్ మీడియా ద్వారా గుర్తింపు తెచ్చుకుని హీరోయిన్‌గా వెండితెరపై అడుగుపెట్టిన సుప్రీత తనపై వచ్చిన విమర్శలకు సూటిగా సమాధానం ఇచ్చారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ల విషయంలో చేసిన తప్పును ధైర్యంగా ఒప్పుకున్న ఆమె తమపై ట్రోలింగ్ చేసేవారికి కూడా అంతే ధైర్యంగా కౌంటర్ ఇచ్చారు. ప్రస్తుతం 'అమరావతికి ఆహ్వానం' ప్రమోషన్లలో బిజీగా ఉన్న సుప్రీత ఇకపై కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితంలో జాగ్రత్తగా అడుగులు వేస్తానని స్పష్టం చేశారు.



# 'కన్నప్ప' బ్యూటీతో 'ఛాంపియన్' హీరో రొమాన్స్..



'ఛాంపియన్' విజయంతో జోష్‌లో ఉన్న రోషన్ మేక కొత్త సినిమాకు 'ఏమో ఏమో ఇది' అనే టైటిల్‌ను ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ప్రకటించారు. వైవిధ్యమైన కథలతో గుర్తింపు పొందిన శైలేష్ కొలను ఈ ప్రేమకథను తెరకెక్కిస్తున్నారు. విడుదల చేసిన గ్లింప్స్‌లో రోషన్ కొత్త లుక్‌లో కనిపిస్తూ ఆకట్టుకున్నాడు. ఇందులో ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తోంది. సరదా ప్రేమ కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. టాలీవుడ్ సీనియర్ నటుడు శ్రీకాంత్ తనయుడిగా సినీరంగంలో అడుగుపెట్టిన రోషన్ మేక ఇటీవల 'ఛాంపియన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. 'పెళ్లిసందడి'తో హీరోగా ఎంట్రీ ఇచ్చిన రోషన్.. ఆ తర్వాత లాంగ్ గ్యాప్ తీసుకుని నటనలో మెరుగులు దిద్దుకున్నాడు. ఈ నేపథ్యంలోనే 'ఛాంపియన్'లో ఆయన పర్ఫార్మెన్స్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్న ఆయన ఇప్పుడు అదే జోష్‌ను కొనసాగించేలా మరో ప్రేమకథతో ముందుకు వస్తున్నాడు. లవర్ బాయ్ ఇమేజ్‌కు తగ్గ ఫేస్ కట్, సహజమైన నటన అతడికి కలిసొస్తాయని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. వైవిధ్యమైన కథలతో పేరు తెచ్చుకున్న దర్శకుడు శైలేష్ కొలను ఈసారి యాక్షన్ థ్రిల్లర్‌లకు విరామం ఇచ్చి పూర్తిస్థాయి రొమాంటిక్ డ్రామాను తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి ' ఏమో ఏమో ఇది ' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఈ టైటిల్‌ను అధికారికంగా ప్రకటించడంతో పాటు 'ది ఫస్ట్ బ్రీజ్' పేరుతో ఓ గ్లింప్స్ వీడియోను విడుదల చేశారు. ఆ వీడియోలో రోషన్ కొత్త లుక్‌లో కనిపిస్తూ, సరదా డైలాగులతో ఆకట్టుకున్నాడు. ముఖ్యంగా సింగిల్ లైఫ్ గురించి చెప్పే సన్నివేశాలు యూత్‌ను టార్గెట్ చేసినట్లు అనిపిస్తున్నాయి. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తోంది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఈ సినిమాలో రోషన్ సరసన ప్రీతి ముకుందన్ నటిస్తోంది. రోషన్‌ఉ ప్రీతి జోడీకి మంచి కెమిస్ట్రీ వర్కౌట్ అవుతుందని మేకర్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి, యాక్షన్ నేపథ్య సినిమాల తర్వాత దర్శకుడు శైలేష్ కొలను నుంచి వస్తున్న పూర్తి స్థాయి లవ్ స్టోరీ కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తి పెరిగింది. రొమాంటిక్ ఫీలింగ్, యూత్ ఎలిమెంట్స్, ఎమోషన్స్ కలగలిపిన కథగా ఇది ఉండబోతుందని సమాచారం. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం ఈ ఏడాది దసరా కానుకగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. తమిళంలో "ఆసాకూడా" అనే సాంగ్‌తో క్రేజ్ తెచ్చుకున్న ప్రీతి ముకుందన్ 2024లో 'ఓం భీమ్ బుష్'తో టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తొలి సినిమాతోనే అందం, అభినయంతో మంచి మార్కులు కొట్టేసినా ఆ సినిమా తర్వాత ఆమెకు పెద్ద స్థాయిలో గుర్తింపు రాలేదు. గతేడాది మంచు విష్ణు హీరోగా తెరకెక్కిన 'కన్నప్ప'లో నెమలి పాత్రలో కనిపించింది. ఆమె అందాల విందు, స్క్రీన్ ప్రెజెన్స్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తాజాగా యంగ్ హీరో రోషన్ సరసన హీరోయిన్‌గా ఎంపిక కావడం ఆమె కెరీర్‌కు జోష్ ఇచ్చేలా కనిపిస్తోంది.



Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jaganannna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com